ఆనంద దీపావళికి అప్రమత్తత తప్పనిసరి

- టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- పండుగ రోజు నిర్లక్ష్యం.. కాకూడదు విషాదం
- దుకాణదారులు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

బెల్లంకొండ: ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో.. పెద్ద, చిన్న తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ దీపావళి. గురువారం దీపావళి వెలుగులు ప్రతి ఇంటా నిండనున్నాయి. పండగ రోజు అందరూ కొత్త దుస్తులు ధరించి బాణ సంచా కాలుస్తూ ఆనంద డోలికల్లో మునిగిపోయి ఉంటారు. అంబరాన్ని తాకే తారాజువ్వలను కాలుస్తూ కేరింతలు కొడతారు. అయితే ఆ వెలుగుల మాటున ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. కొద్దిపాటి నిర్లక్ష్యంతో పండగ రోజు విషాదంగా మిగిలే అవకాశం ఉంది. అందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తేనే ఆనంద దీపావళి అవుతుంది. బాణసంచా కాల్చే సమయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల వ్యాప్తంగా వందల సంఖ్యలో బాణ సంచా దుకాణాలను ఏర్పాటు చేసి, టపాసులను విక్రయిస్తారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కూడా తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేశారు. దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



బాణ సంచా దుకాణంలో టపాసులు

పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్ద గడ్డివాములకు దూరంగా టపాసులు కాల్చాలి.
- టపాకాయల పని తీరు, వెలిగించాల్సిన విధానం పై పిల్లలకు అర్థమయ్యేలా పెద్దలు చెప్పాలి.
- సాధ్యమైనంత వరకు పెద్దల పర్యవేక్షణలో పిల్లలు టపాసులు కాల్చాలి.
- రోడ్లపై టపాసులు పేల్చేప్పుడు వాహనదారులకు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి.
- వ్యాపారులు అనుమతించిన ప్రాంతంలోనే దుకాణాలు పెట్టుకోవాలి.
- టపాసుల విక్రయ ప్రాంతంలో విధిగా ఇసుక, నీరు, కార్బన్‌డయాక్సైడ్ వాయువును అందుబాటులో ఉంచుకోవాలి.
- అనుకోని ప్రమాదాలు తలెత్తినప్పుడు సమర్థంగా ఎదుర్కొనేందుకు విశాలమైన మార్గం ఉండాలి.
- అప్పుడే మంటలను త్వరగా అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బందికి అనువుగా ఉంటుంది..
- దుకాణాల సమీపంలో సిగరెట్లు, బీడీలు వంటివి కాల్చకుండా పొగ త్రాగరాదు అని బోర్డులను పెట్టాలి.

అనుమతులు తప్పనిసరి

బాణ సంచా విక్రయ వ్యాపారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఎక్కడైనా అనుమతులు లేకుండా బాణ సంచా విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవు.

– అప్రమ్సీసా బేగం, తహసీల్దార్, బెల్లంకొండ

అప్రమత్తంగా వ్యవహరించాలి

బాణ సంచా దుకాణదారులు విక్రయ కేంద్రాల్లో నిబంధనలను పాటించాలి. ప్రమాదాలనేవి ప్రారంభంలో చిన్న నిగానే ఉంటాయి. అనుమానం రాగానే దుమ్ము వక్కల ఉన్నవారు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలి. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి లేదా, 108 లేదా పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలి.

– శ్రీధర్, జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి, పల్నాడు

- మందు గుండు సామగ్రి విక్రయ దుకాణాలకు విద్యుత్ వైరింగ్ సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ప్రతి దుకాణం ఎదుట టపాసుల ధరల పట్టిక అగ్నిమాపక కేంద్రాల ఫోన్ నంబర్లు తప్పకుండా ఉండాలి.

అనధికారికంగా మద్యం విక్రయిస్తే చర్యలు



క్రోసూరు: అనధికారికంగా మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, షాపు లైసెన్సు రద్దు చేస్తామని క్రోసూరు ఎక్సైజ్ సీఐ టి.తులసి హెచ్చరించారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు తూచ తప్పకుండా పాటించాలని సూచించారు. మద్యం షాపు నిర్వాహకులు ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని స్పష్టం చేశారు. ఎస్ఐ టి.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

రాజుపాలెం: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ దుకాణదారులు ముందుగా రెవెన్యూ, పోలీసు అధికారుల అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా దుకాణదారులు బాణా సంచా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

సత్తెనపల్లి: పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో బుధవారం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం ప్రోగ్రాం జరుగుతుందని సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జీఎస్‌వీవీ కుమార్ మంగళవారం తెలిపారు. సత్తెనపల్లి పట్టణ, పరిసర గ్రామాల్లోని ప్రయాణికులు తమ ప్రయాణ అవసరాల కోసం సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. ప్రయాణికులు 99592 25429 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు అందించాలన్నారు.

న్యాయమూర్తికి సత్కారం



సత్తెనపల్లి: జిల్లా సీనియర్ సివిల్(సత్తెనపల్లి డివిజన్) జడ్జిగా పని చేస్తూ పదోన్నతి పై గుంటూరు 3వ అదనపు జిల్లా జడ్జిగా వెళుతున్న న్యాయమూర్తి సీహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావును మంగళవారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, ఆయన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమం లో ప్రొసెస్ సర్వర్ ఎం.జ్ఞానప్రకాష్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

వరిలో తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి

బెల్లంకొండ: వరి పంటలో తెగుళ్ల నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కండ్లపాడు, చండ్రాజుపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ప్రత్తి, వరి పంటలు పరిశీలించి పలు రకాల తెగుళ్లను గుర్తించారు. పత్తిలో ఆకు మచ్చ తెగులు ఆశించడంతో ఆకులపై ఆకు మచ్చలు ఏర్పడి తదుపరి దశలో ఆకులు ఎండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది కె. ప్రసాదరావు, గ్రామ ఉద్యాన సహాయకులు డి.రజని, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేద సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంకొండ: ఆయుర్వేద వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ఆయుష్ వైద్యాధికారి కె.మేఘనాథ తెలిపారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవ వేడుకలను స్థానిక వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయుర్వేదానికి మూల కారణమైన ధన్వంతరి జయంతి వేడుకలను నిర్వహించారు. వైద్యశాలలో ధన్వంతరి పూజలను స్థానికులతో కలిసి చేశారు. అనంతరం రోగులకు ఆయుర్వేద దినోత్సవం ఉద్దేశం, ప్రాముఖ్యత, లక్ష్యాలను వివరించారు. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులకు ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు.

18 మందిపై కేసు నమోదు

సత్తెనపల్లి: ఇరువర్గాలకు చెందిన 18 మందిపై సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 27న సత్తెనపల్లి మండలం కొమెరపూడి లోని దర్గా దగ్గర వైఎస్సార్ సీపీ, టీడీపీలకు చెందిన ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో వైఎస్సార్ సీపీకి చెందిన షేక్ మహమ్మద్ అలీ ఫిర్యాదు మేరకు టీడీపీకి చెందిన షేక్ ఆరిఫ్, మరో ఏడుగురుపై కేసు నమోదు చేశారు. అలాగే టీడీపీకి చెందిన షేక్ జిలేబార్ అలీ ఫిర్యాదు మేరకు వైఎస్సార్ సీపీకి చెందిన మందులపాలెం మహబూబ్ సుభానితో పాటు మరో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు.

బీమాపై అవగాహన

అమరావతి: ఐడీసీ బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సెర్ప్ సంస్థ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'ఆరోగ్య బీమా, ఆర్థిక అక్షరాస్యత'పై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ మేకల హనుమంతరావు పాల్గొని, ఉషస్సా భారత్, పీఎంజేజేవై, పీఎం ఎస్‌బీవై వంటి జీవిత బీమా కార్య క్రమాలను వివరించారు. క్లాస్ మిత్రలు పాల్గొన్నారు.

అభివృద్ధిని గ్రామస్తులు పరిశీలిస్తుండాలి



దమ్మాలపాడు(ముప్పాళ్ల): గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులలోని న్యాణ్యతను గ్రామస్తులు కూడా పరిశీలిస్తుండాలని ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.సిద్దలింగమూర్తి చెప్పారు. ముప్పాళ్ల, దమ్మాలపాడు గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. పనులు జరిగే ప్రాంతాన్ని ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అప్పుడే ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నాణ్యత విషయంలో రాజీపడితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిమెంట్ డ్రెయిన్ నిర్మాణాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట సత్తెనపల్లి క్లస్టర్ ఏపీడీ పీవీ నారాయణ, ఏపీఓ ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి

బెల్లంకొండ: ప్రకృతి వ్యవసాయ విధానంలో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని కండిపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు అవుతున్న పత్తి పంటను సిబ్బందితో కలిసి పరిశీలించారు. పత్తి పంటను ఏ గ్రేడ్ మోడల్‌లో అరు వరసల పత్తి, తరువాత కంది అంతర పంటగా వేసినట్లు రైతు వెంకటేశ్వర్లు తెలిపారు. దానితో పాటుగా వివిధ రకాల అంతర పంటలు, సాలుకు సాలుకు మధ్య పెసర అలసంద సజ్జ గోరు చిక్కుడు తదితర పంటలను వేసినట్లు తెలిపారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న డీపీఎం అమలకుమారి

ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన పీఎండీఎస్, ఘన జీవామృతం వినియోగం వంటివి వాడటం వలన తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన, అధిక దిగుబడి ఇచ్చే పంటలు పొందవచ్చు అన్నారు. అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్, ఎంటీఎ పవన్ కుమార్, సిబ్బంది అనంతలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

సత్తెనపల్లి: పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విధివిధానాల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని హోలీ ఫ్యామిలీ పాఠశాలలో విద్యావంతులతో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు విద్యావంతులు, మేధావులు ఓటు నమోదుకు అవసరమైన పత్రాలు అన్నింటిని అందుబాటులో ఉంచామన్నారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ విజయరాణి, పాఠశాల సుపీరియర్ సిస్టర్ ఆరుణ జ్యోతి పాల్గొన్నారు.



దరఖాస్తు అందుకుంటున్న ప్రిన్సిపల్ విజయరాణి

ముప్పాళ్ల: ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముప్పాళ్లలోని టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంగళవారం సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామానికి చెందిన కాట్రగుంట బ్రహ్మేశ్వరరావు కు రూ.10లక్షలు, తాటికొండ నరసింహారావు కు రూ.2 లక్షలను అందజేశారు.

ప్రతి అర్జీకి పరిష్కారం

విద్యుత్ బకాయిలు వసూలు చేయాలి

ఎస్ఈ పి.విజయ్‌కుమార్

నకరికల్లు: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలని, పెండింగ్ బకాయిలను సత్వరమే వసూలు చేయాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ పి.విజయ్‌కుమార్ ఆదేశించారు. స్థానిక విద్యుత్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లు, సరఫరా తీరును పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో రూ.15 లక్షల వరకు బకాయిలు ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు మించి బిల్లులు చెల్లించకుంటే మీటర్లు తొలగిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలలో ఉద్యోగులు ఉన్న ఇళ్ల విద్యుత్ బిల్లులు తప్పక చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలలో 200 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటితే బిల్లు చెల్లించాలని చెప్పారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సహించబోమన్నారు. ఆపరేటర్లు 8 గంటల డ్యూటీ పద్ధతిని విధిగా అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీఈ బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఈ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్ఈ విజయ్‌కుమార్

మద్యం బెల్ట్ దుకాణాలు నడిపితే లైసెన్స్ రద్దు

సత్తెనపల్లి: మద్యం బెల్ట్ దుకాణాలు నడిపితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, అరెస్ట్ చేసి మద్యం దుకాణ లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సత్తెనపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.విజయ కుమార్ అన్నారు. మద్యం దుకాణదారులతో పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ నందు మంగళవారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అనధికార మద్యం విక్రయాలు జరపరాదన్నారు. ఎక్కడా కూడా మద్యం బెల్ట్ దుకాణాలు నడపరాదని, ఎవరైనా ప్రైవేట్ మద్యం దుకాణ దారుడు బెల్ట్ షాపులను నడిపితే లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. గరిష్ట చిల్లర ధరకే మద్యాన్ని విక్రయించాలన్నారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ సత్తెనపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ కె.నాగలక్ష్మి, సిబ్బంది, ప్రైవేట్ మద్యం లైసెన్స్ దారులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ విజయ కుమార్

దొడ్లేరు, అనంతవరంలో పొలం పిలుస్తోంది

క్రోసూరు: మండలంలోని దొడ్లేరు, అనంతవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమ నిర్వహించారు. ఏడీఏ వి.హనుమంతరావు హాజరై వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ-పంటలో నమోదైన రైతులకు రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. అనంతరం అధికారులు సాగులో ఉన్న వరి పొలాలను రైతులతో కలిసి సందర్శించారు. సిబ్బంది కమల, దివ్య, రైతులు పాల్గొన్నారు. నష్టాలు తెలిపారు. రబీ సీజన్ నుంచి పంటల బీమా పథకం కొరకు రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. సీసీఐ ద్వారా పత్తి విక్రయించదలిచిన రైతులు రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని

సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ

పెదకూరపాడు: సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని పది మందికి రూ.13,60,392ను పంపిణీ చేశారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేదలకు చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొదటిసారిగా 27 మందికి రూ. 22,72,539ల చెక్కులు మంజూరైనట్లు చెప్పారు.పార్టీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, మండల నాయకులు బుల్లిబాబు, మాదినేని సుబ్బయ్య, ప్రసాద్, పాటిబండ్ల శివయ్య, నెల్లూరు మల్లికార్జున పాల్గొన్నారు.

జాబ్ మేళాలో

54 మందికి ఉద్యోగాలు

క్రోసూరు: జాబ్ మేళాలో 141 మంది హాజరు కాగా 54 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు సీడాప్ పీవో నాగులు తెలిపారు. జాబ్ మేళాకు 4 కంపెనీల ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వి.వి. రమాదేవి నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందనలు తెలిపారు. ఉద్యోగావకాశాలు పొందిన వారందరూ బాగా క్రమించి ఉద్యోగాలలో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఎ.శ్రీకాంత్, రామకృష్ణ, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కల్పించాలి

ముప్పాళ్ల: గ్రామాల్లో డిగ్రీ పూర్తయిన వారిని గుర్తించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ఎంపీడీవో పీవీ విజయ్‌పై చెప్పారు. దాచినేవారిపాలెం రైతు సేవా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పై సచివాలయాల సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బీఎల్‌ఓలు గ్రాడ్యుయేట్లను గుర్తించాలని, ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించాలన్నారు. ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ లక్ష్మీప్రసాదు మాట్లాడుతూ ఇప్పటి వరకు 434 అర్జీలు అందాయన్నారు. సమావేశంలో ఆయా బీఎల్ ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం మండల

కార్యదర్శిగా పిచ్చారావు

నకరికల్లు: సీపీఎం మండల కార్యదర్శిగా మండలంలోని చేజర్ల గ్రామానికి చెందిన పిల్లా రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఈపూరి లక్ష్మారెడ్డి, ఈపూరి అప్పిరెడ్డి, రామాంజనేయ నాయక్, చట్టు కోటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, దుర్గారావులను ఎన్నుకున్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీశ్వరరెడ్డి, ఎ.గోపాల్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

సత్తెనపల్లి: పోలీసులు జడ్జీలాగా ఎదుట న్యాయవాదుల మనోభావాలకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేయటం సబబు కాదని న్యాయవాది గుజ్జర్లపూడి మార్కొండ అన్నారు. పెదకూరపాడు పోలీసులు అనుచిత వ్యాఖ్యలకు ఖండనగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంభాల అనిల్ కుమార్, న్యాయవాదులు బత్తుల శ్రీనివాస బాబు, మూర్తి, సయ్యద్ అబ్దుల్‌రహీం, పోతల రవి, డి.శ్రీనివాసరావు, నరిశెట్టి వేణుగోపాల్, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

క్రోసూరు: క్రోసూరులోని శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు 40 రోజుల పాటు మాలధారులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని సేవా సమితి అధ్యక్షులు తెలిపారు. స్థానిక వీరభద్ర, మల్లేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమానికి మాలధారులు హాజరుకావాలని కోరారు.

స్నేహ హస్తాలు సేవలు అభినందనీయం

అచ్చంపేట: స్నేహ హస్తాలు ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ రూ.1.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఫెన్సింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఇందులో సగ భాగం అంటే రూ.60వేలు పాఠశాల ఉపాధ్యాయులు భరించగా, మిగిన సగం స్నేహ హస్తాలు ఫౌండేషన్ సమకూర్చింది. సంస్థ ప్రతినిధులు, తుమ్మా శౌరెడ్డి, మన్నెం భద్రయ్య, తాయి కొమ్ములబాబు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ నంబిపోగు కాంతి, పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.శారదా, తవుడిశెట్టి శ్యామ్‌ప్రసాద్, పిల్లా సుజాత పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలతో మేలు

అచ్చంపేట: పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల ఉధ్రుతిని తగ్గించేందుకు పొలంలో అక్కడక్కడ లింగాకర్షక బుట్టలను ఉంచాలని ఏవో పి.వెంకటేశ్వర్లు తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చిగురుపాడులో ఆయన పత్తి పంటను పరిశీలించారు. పేనుబంక, తామరపురుగు, తెల్లదోమ, పచ్చదోమలను నివారణకు చేపట్టవలసిన పద్ధతులను వివరించారు రైతు సేవా సిబ్బంది ఎస్.మన్యానాయక్, వెటర్నరీ అసిస్టెంట్ కె.కావ్య, సర్పంచ్ గుండం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపన స్థాయికి ఎదగాలి

సత్తెనపల్లి: ప్రతి వ్యక్తి చిన్న మొత్తాల రుణాలతో తృప్తి చెందకుండా ఎక్కువ మొత్తంలో రుణాలు పొంది పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్తెనపల్లి శాఖ మేనేజర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో భారతీయ రిజర్వు బ్యాంక్ సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేనేజర్ పాల్గొని, మాట్లాడారు. వర్క్ షాపుకి ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ అధ్యక్షత వహించారు. బ్యాంకింగ్ రంగంలో అనేక అవకాశా లు ఉన్నాయని, వాటిని ఖాతాదారులందరూ ఉపయోగించుకొని తమ తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి లాంటి ప్రమాద బీమా లాంటి ఖాతాలు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు.



మాట్లాడుతున్న మేనేజర్ చంద్రశేఖర్ నాయక్

ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ కె. వెంకటేశ్వరరావు, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ మొహమ్మద్ ఖాజావలి, సంస్థ రిసోర్స్ పర్సన్ షేక్ బాజీ, నల్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ విజయ భాస్కర్, సత్తెనపల్లి మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ చిన్న రూన్సి, శ్రీలక్ష్మి, అర్చీలు, రైతులు, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

సీపీఎం కార్యదర్శిగా శ్రీనివాసరావు

రాజుపాలెం: కొండమోడులో గల వీరమ్మ కాలనీలో సీపీఎం సమావేశం మంగళవారం జరిగింది. మండల సీపీఎం కార్యదర్శిగా ముక్కపాడుకు చెందిన ముడమాల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. తెల్ల గుల్ల కృష్ణవేణి కార్యదర్శిగా శ్రీనివాసరావు పేరును తీర్మానంలో ప్రవేశ పెట్టగా సభ్యులందరూ ఆమోదం తెలిపారు. జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యులు ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఫలితం దక్కుతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గడ్డ చలమయ్య, జిల్లా వ్యవసాయ కార్యవర్గ సభ్యులు లక్ష్మీశ్వరరెడ్డి, మెట్టు పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పులిచింతల ప్రాజెక్టు రోడ్డు నిర్మాణంలో పురోగతి

అచ్చంపేట: మండలంలోని మాదిపాడు నుంచి కండువోడుకుండా, జడపల్లిమోటు తండాలను కలుపుతూ పులిచింతల ప్రాజెక్టు ఘాట్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించాలంటూ సాక్షిలో 'మంచి మార్గం చూపండి'శీర్షికతో ఈ నెల 28న ప్రచురించిన వార్త కథనానికి అధికారుల్లో చలనం వచ్చింది. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులు మంగళవారం రోడ్డు పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో మాదిపాడు నుంచి పులిచింతల ఘాట్ రోడ్డు వరకు ఆరు కిలోమీటర్ల తారు రోడ్డును వేసేందుకు రూ.3.50కోట్లు మంజూరు చేశారు. అప్పటి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శిలా ఫలకాన్ని ఆవిష్కరించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా పనులు చేపట్టకపోగా.. మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని కూల్చివేశారు. అధికారులు నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డును పునరుద్ధరించి తారురోడ్డు వేసేందుకు సిద్ధపడ్డారు.



ప్రారంభమైన రోడ్డు పనులు

పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి

అచ్చంపేట: తరచూ వర్షాలు పడుతున్నందున పశువులు తరచూ అనారోగ్యం పాలై, పాల దిగుబడి తగ్గిపోతుందని పశువైద్యాధికారి డాక్టర్ స్వాతీదేవి తెలిపారు. మండలంలోని వేల్పూరులో మంగళవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆమె పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడారు. పాడి, సూడు గేదెలకు పరీక్షలు నిర్వహించి, వ్యాక్సిన్ ఇచ్చారు. పిల్లదూడ వరకు గేదెలను కట్టేసి ప్రదేశాన్ని తరచూ శుభ్రం చేయాలని, దోమల నివారణకు ప్యాన్లు, దోమ తెరలు వాడాలన్నారు. సూడు గేదెలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పశువైద్యశాల ప్రధాన దాత ఆమంచి రవికుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మరో పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్ మల్లయ్య, , పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పురోహితునికి సత్కారం

అమరావతి: చతుర్ద పురోహిత స్మార్త విద్వత్ మహ సభ బ్రహ్మ శ్రీ యామిజాల నరసింహమూర్తి అధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం క్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరావతి క్షేత్ర పురోహితుడు కౌశిక ప్రసాద్‌ను సత్కరించి, వైదిక ధర్మ సామ్రాట్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోహిత సంఘం ఆధ్వర్యంలో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, వేదకవేశ్వర వైదిక విశ్వ విద్యాలయం, కాంచీపుర ఆదిశంకరాచార్య వైదిక విశ్వ విద్యాలయాల కుల పతులు, బహుశాస్త్ర పండితులు నిర్వహించిన పురోహిత పరీక్షలు ఉత్తీర్ణులైన విద్యార్థులకు జయపత్రికలు(సర్టిఫికెట్లు) బహూకరించి అభినందించారు. వైదిక ధర్మ సామ్రాట్ అవార్డు పొందిన కౌశిక ప్రసాద్‌ను పలువురు పురోహితులు, అర్చకులు బ్రాహ్మణ పెద్దలు అభినందించారు.

పత్తిలో తెల్ల దోమను నివారించండి

అమరావతి: పత్తి పైరును ప్రస్తు తదశలో గులాబి రంగు పురుగుతో పాటు పేనుబంక, తెల్లదోమ, తామర పురుగుల వంటి రసం పీల్చే పురుగుల ఆశించి న ప్రమాదమున్నాయని ఏఓ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఎండ్రాయి గ్రామంలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. రైతులకు పత్తిని ఆశించే పలు రకాల తెగుళ్ల నివారణను వివరించారు. రైతులకు అవగాహన కల్పించారు.

